
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక





వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫెన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060



సంపుటి : 1 సంచిక : 255 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 27 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 254 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 27 july 2024 PAGES : 8 PRICE : 5/-


## దిగివస్తున్న పసిడి ధరలు..

- బడ్జెట్ ప్రకటన తర్వాత 3 రోజుల్లో గణనీయ తగ్గుదల
- మూడు రోజుల్లో ఏకంగా రూ.5000 తగ్గిన 10 గ్రాముల బంగారం ధర
- వెండి ధరలోనూ భారీ తగ్గుదల
- బంగారం దిగుమతులపై కస్టమ్స్ సుంకం తగ్గింపుతో తగ్గుతున్న ధరలు



## అగ్నిపథ్ సున్నితమైన అంశం

- అగ్నిపథ్‌పై ప్రతిపక్షాల విమర్శలు..
- తిప్పికొట్టిన ప్రధాని మోదీ..
- పథకం ఉద్దేశం ఇది..
- యుద్దానికి ఎల్లవేళలా సన్నద్ధంగా ఉండే విధంగా యువతను తయారు చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం
- తమ వ్యక్తిగత లాభం కోసం అగ్నిపథ్ పథకాన్ని రాజకీయ అంశంగా మలుచుకున్నాయి





## అందుకే జగన్ ఢిల్లీకి వెళ్లారా?

- జగన్ మోహన్ రెడ్డికు ప్రతిపక్ష హోదా రావాలంటే ఇంకో పదేళ్ళ అయినా సమయం పడుతుంది
- శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ప్రజలు జగన్‌కు ఓట్లేసి 11సీట్లయినా ఇచ్చింది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించమని కానీ సింగిల్ కెమెరాతో ప్రెస్మీట్‌లు పెట్టడానికి కాదు
- అభిమానించినా, అవమానించినా నిలదొక్కుకున్న వాళ్లే రాజకీయంగా ఉండగలరు


**అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు ప్రతిపక్ష హోదా రావాలంటే ఇంకో పదేళ్ల అయినా సమయం పడుతుందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రజలు జగన్‌కు ఓట్లేసి 11సీట్లయినా ఇచ్చింది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించమని కానీ సింగిల్ - మిగతా3లో

## సేవల రంగం అభివృద్ధి చెందితేనే

# రాష్ట్రం అభివృద్ధి

- జగన్ హయాంలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులు
- ఐదేళ్లలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో శ్వేతపత్రం విడుదల
- నాకు పేరొస్తుందని పట్టిసీమను సరిగా నిర్వహించలేదు
- అమరావతిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3 లక్షల కోట్ల ఆస్తి
- వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు
- ఆర్థిక శాఖపై శ్వేతపత్రంలోని అంశాలను సభకు వివరించిన వైనం
- "రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి
- పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉండడం వల్ల ఆదాయం తక్కువ



**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. రాష్ట్ర విభజన నుంచి వైకాపా పాలన వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారు. అభివృద్ధి చేస్తే తెలంగాణతో సమానంగా ముందుకు..విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, - మిగతా3లో



## దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు

- అమర జవాన్లకు ప్రధాని మోదీ ఘన నివాళి.. పాకిస్థాన్‌కి గట్టి హెచ్చరిక
- దాయాది పాకిస్థాన్ గతంలో పాల్పడిన వికృత ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి
- అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు
- పైగా ఉగ్రవాదం, ప్రాక్సీ వార్ పేరుతో కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది.
- మా సైన్యం ఉగ్రవాదాన్ని నలిపివేసి, శత్రువులకు తగిన జవాబిస్తుంది

## రెడ్ బుక్ తెరవకముందే

# ఢిల్లీలో గగ్గోలు

- విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్
- పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారు
- రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా
- జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం

**అమరావతి**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగియనున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు - మిగతా3లో



## పరారీలో మదనపల్లె ఘటనలో మాధవరెడ్డి అనే వ్యక్తి



- మదనపల్లె నుంచి విజయవాడ బయల్దేరిన ఆర్పీ సిసోడియా
- రాయచోటిలో అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ సందర్శన
- జిల్లా కలెక్టర్ శ్రీధర్, జేసీ, ఇతర రెవెన్యూ అధికారులతో సిసోడియా సమావేశం

## ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు

# ప్రత్యర్థులను బెదిరిస్తున్నారు

- హామీలు అమలు చేయాలని బడ్జెట్ పెట్టడం లేదు
- రాష్ట్రానికి ఉన్న మొత్తం అప్పు ఇదే: జగన్
- ఏపీ అప్పులు రూ.9.74 లక్షల కోట్లు అని ప్రకటన
- అదే సమయంలో తాడేపల్లిలో జగన్ ప్రెస్ మీట్
- ఏపీకి ఉన్న మొత్తం అప్పులు రూ.7.48 లక్షల కోట్లు అని వెల్లడి
- సాధారణ బడ్జెట్ అయితే... ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలన్నింటిని చూపించాల్సి వస్తుందని
- అందుకే 7 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని
- చంద్రబాబు చెప్పిందే ఎల్లోమీడియాకు వేదం



**తాడేపల్లి**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ తాడేపల్లిలో ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అంటేనే వంచన, తప్పుడు ప్రచారం అని అభివర్ణించారు. అందుకే ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణ బడ్జెట్ అయితే... ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలన్నింటిని చూపించాల్సి వస్తుందని, అందుకే 7 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు - మిగతా3లో

## వారికి రూ.3 వేలు ఆర్థిక సాయం

- తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి లోనయ్యాయి
- శిబిరాల్లో తలదాచుకున్న కుటుంబాలకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సాయం
- పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులకు, ఉన్నతాధికారులను ఆదేశించాం

# ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రత్యర్థులను బెదిరిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

గోబెల్స్ సిద్ధాంతాన్నే నమ్ముకున్నారని, చంద్రబాబు చెప్పిందే ఎల్లోమీడియాకు వేదం అని, చంద్రబాబు ఏం చెబితే అదే ఎల్లో మీడియా రాస్తుందని విమర్శించారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని నమ్మిస్తారని, ఆ తర్వాత తమ అజెండా అమలు చేస్తారని వ్యాఖ్యానించారు.

"ఇటీవలే మనందరికీ మొదటి స్టోరీ పరిచయం చేశారు. అదేంటంటే... రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిన పరిస్థితిలో ఉంది అనేదే ఆ స్టోరీ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్లే తాను రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోతున్నాడట. రాష్ట్రం నిజంగానే ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందా అనే వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మీడియా కూడా బాధ్యతగా వ్యవహరించి, వాస్తవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి.
రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిపోయిందనే వాదనను చంద్రబాబు మీడియా సమావేశాల్లోనూ, గవర్నర్ ప్రసంగంలోనూ తీసుకొచ్చాడు. ఎన్నికల దగ్గర నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఊదరగొడుతున్నది ఏంటంటే... రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందట.
ఓవైపు రూ.14 లక్షల కోట్లు అప్పు ఉందని చెబుతూనే, మరోవైపు సూపర్-6 పథకాలు అన్నారు, సూపర్-7, సూపర్-10 అన్నారు. దేనికదే ప్రత్యేకంగా ప్రచారం చేసుకుంటూ వచ్చారు. చివరికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు. ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలందరు అడుగుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తాను చెప్పిన రూ.14 లక్షల కోట్ల అప్పు అంశాన్ని గట్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం వచ్చింది. అందుకే మళ్లీ గోబెల్స్ ప్రచారం మొదలుపెట్టాడు.
కానీ వాస్తవం చెప్పాలంటే... అక్కడ రూ.14 లక్షల కోట్ల అప్పు నిజంగానే ఉందా? ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత లేనిది ఉన్నట్టు ఎలా చెప్పగలడు? బడ్జెట్ పత్రాల్లో ఇవన్నీ చూపించక తప్పదు కదా. కానీ, అవన్నీ చూపించలేని పరిస్థితి వచ్చేసరికి చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నాడు. ఇప్పటికే రెండుసార్లు రివ్యూ అన్నాడు, అధికారుల ట్రాన్స్ ఫర్ అన్నాడు... చివరికి గవర్నర్ ప్రసంగానికి వచ్చే సరికి రూ.14 లక్షల కోట్లను కాస్తా రూ.10 లక్షలకు తగ్గించాడు.
ఆ రూ.10 లక్షల కోట్ల విషయంలో అయినా గవర్నర్ తో నిజాలు చెప్పించాడా అంటే అదీ లేదు. ఓసారి నిజంగా రాష్ట్రంలో అప్పుల పరిస్థితి ఎలా ఉందో పరిశీలిద్దాం. నేను చెప్పేవన్నీ ఆర్బీఐ, కాగ్, స్టేట్ బడ్జెట్ డాక్యుమెంట్లలోని వివరాలు. చంద్రబాబు అనే వ్యక్తి గవర్నర్ తో కూడా అబద్ధాలు చెప్పించాడు, శ్వేతపత్రం పేరుతో మరీ అబద్ధాలు ఆడుతున్నాడు.
జూన్ నెల వరకు తీసుకుంటే ఏపీ ప్రభుత్వం నేరుగా చేసిన అప్పు రూ.5.18 లక్షల కోట్లు. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాకముందు రూ.1,18,051 కోట్ల అప్పు ఉంటే... 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రూ.2,71,798 కోట్ల అప్పు ఉంది.
జూన్ లో మా పాలన ముగిసే సమయానికి ప్రభుత్వ అప్పు రూ.5.18 లక్షల కోట్లుగా ఉంది. వాటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ రుణాలు రూ.1.06 లక్షల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ లేని రుణాలు రూ.1.23 లక్షల కోట్లు ఉన్నాయి. మొత్తమ్మీద పూర్తిస్థాయిలో రాష్ట్ర అప్పులు చూస్తే రూ.7.48 లక్షల కోట్లు" అని జగన్ వివరించారు.

గత 52 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఆస్తులు ధ్వంసం చూస్తుంటే పురోగతి వైపు వెళ్తుందా?.. రివర్స్‌లో వెళ్తోందా అనే అనుమానం కలుగుతుంది అన్నారు. ప్రశ్నించే వాళ్లు లేకుండా ఉండేలా పాలన సాగుతోందని ఆరోపించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. హామీలపై ప్రజలు నిలదీస్తారని భావించే బడ్జెట్ కూడా పెట్టలేని అధ్వానమైన స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు జగన్. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం చంద్రబాబుకు లేదని... మోసపూరిత హామీలకు కేటాయింపులను ప్రశ్నిస్తారని భయపడుతున్నారని అన్నారు. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయిని ఇప్పటి వరకు ప్రచారం చేసిన చంద్రబాబు గవర్నర్ ప్రసంగంలో 10 లక్షల కోట్ల అప్పులు చూపించారని జగన్ వివరించారు. ఇప్పుడు శ్వేత పత్రాలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది జూన్ వరకు ఏపీ తీసుకున్న అప్పులు రూ.5 లక్షల 18 వేల కోట్లు మాత్రమేనని వివరించారు. 2014 నుంచి ఐదేళ్ల వరకు చంద్రబాబు హయాంలో 21.63 శాతం వడ్డీతో అప్పులు చేశారని జగన్ వివరించారు. వైసీపీ హయాంలో కేవలం 12.63 శాతం మాత్రమే అప్పులు చేశామన్నారు. తమ హయాంలో జరిగిన ఆర్థిక విధానాలను కేంద్ర ఎకనామిక్ సర్వే ప్రశంసించిందన్నారు. 2 లక్షల 72 వేల కోట్ల అప్పుతో 2019లో చంద్రబాబు తమకు ప్రభుత్వాన్ని అప్పగించారని తెలిపారు జగన్. ఇప్పుడు అది ఐదు లక్షల 18 వేల కోట్లకు చేరిందని గుర్తు చేశారు. మిగతా అప్పులు అంటే గ్యారంటీలు, విద్యుత్ ఒప్పందాలు, కలిపినా ఏడున్న లక్షల వరకు ఉంటుందని అన్నారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం అప్పులు 14 లక్షల కోట్లకు చేరిందని ప్రచారం చేశారని... గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్దాలు చెప్పించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చేసరికి ఖజానాలో కేవలం వందల కోట్లు మాత్రమే ఉందని గుర్తు చేశారు. మధ్యలో కరోనా లాంటి ఇబ్బందులు వచ్చినా మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. డీబీటీ ద్వారా రూ.2.71 లక్షల కోట్లు ప్రజలకు చేరవేశామని తెలిపారు. లెక్కచూసిన తర్వాత ఎవరు ఆర్థికంగా ధ్వంసం చేశారో అర్థం చేసుకోవాలన్నారు. వీటిని సభలో చెప్పాల్సి ఉంటుందనే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదన్నారు. గవర్నర్ కూడా ఆర్థిక శాఖను పిలిచి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు గవర్నర్‌కు లేఖ కూడా రాస్తామన్నారు జగన్

కొత్త నినాదం జగన్ ఉండి ఉంటే

పీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి వైసీపీ శ్రేణులను జగన్ సిద్ధం చేశారు. కూటమి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గతంలో ఇచ్చిన పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని కోసం జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని తీసుకొచ్చారు. తమ హయాంలో చేసిన పథకాలను వివరించారు. హామీలను అమలు చేసే ఉద్దేశం లేకపోవడంతోనే శ్వేతపత్రం అని ఆర్థిక విధ్వంసం అంటూ కబుర్లు చెబుతున్నారని ఆరోపించారు జగన్. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతుందని ఇప్పటి వరకు పథకాలకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వడం లేదన్నారు. పథకాలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలు గుర్తు చేస్తున్నారు. జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని అందుకున్నారు. ఇప్పుడు అధికారంలో జగన్ ఉండి ఉంటే చాలా పథకాలు ప్రజలకు అందేవని బలంగా తీసుకెళ్లనున్నారు. ఇదే విషయం ప్రెస్‌మీట్లో జగన్ వివరించారు.

# సేవల రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసివచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుంది. నాకు పేరొస్తుందని పట్టిసీమను సరిగా నిర్వహించలేదు
పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు నీరందుతుది. రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు చెప్పారు. ఇప్పుడు రూ.990 కోట్లతో అది కట్టాల్సిన పరిస్థితి. 2021 నాటికి పూర్తయ్యే ప్రాజెక్టు.. 2027-28 నాటికి వాయిదా పడే పరిస్థితి వచ్చింది. అమరావతిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి
న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల్లో 7.72లక్షల



ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది. దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ.6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా 76, 195 కోట్లు తగ్గిపోయింది.


### ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు

ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏఆర్‌ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్‌ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారు అని చంద్రబాబు వివరించారు. కానీ, 2019 తర్వాత తప్పుడు పాలనతో పరిస్థితి తారుమారైంది. అస్తవ్యస్త విద్యుత్ కొనుగోళ్ల విధానం ద్వారా రూ.12,250 కోట్ల మేర అదనపు భారం పడింది. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7 వేల కోట్ల నష్టం వాటిల్లింది. రూ.9,750 కోట్ల మేర ఖనిజ సంపదను దోచుకున్నారు. 101.16 ఎకరాల మడ అడవులను ధ్వంసం చేస్తే, ఎన్జీటీ రూ.5 కోట్ల జరిమానా వేసింది. పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోగా... అమరావతి, పోలవరం, శక్తి ఉత్పాదన రంగంలో కాంట్రాక్టులు రద్దయ్యాయి. ప్రభుత్వ అసమర్థత కారణంగా ఒక్క విద్యుత్ రంగంలోనే 1.29 లక్షల కోట్ల నష్టం వచ్చింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆయకట్టు నిర్ధారణలో జాప్యం కారణంగా రూ.45 వేల కోట్లు, డ్యామేజీలు, మరమ్మతులతో మరో రూ.4,900 కోట్లు, జల విద్యుత్ ఉత్పాదనలో జాప్యం కారణంగా రూ.3 వేల కోట్లు నష్టం వాటిల్లింది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు వ్యతిరేక విధానం అవలంబించారు. మేం కేటాయించిన 227 ఎకరాల భూములను ఉపసంహరించుకుని, పరిశ్రమలను తరిమేశారు. మా హయాంలో 5 లక్షల కోట్లతో పరిశ్రమలు పనులు ప్రారంభించాయి. 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇచ్చాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి బడ్జెట్ లో 34 శాతం ఖర్చు చేశాం. కానీ వీళ్లు అధికారంలోకి వచ్చాక పన్నులు విపరీతంగా పెంచేశారు. విద్యుత్ చార్జీలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, ఇసుక రేట్లు పెంచారు, పెట్రోల్ ధరలు పెంచారు, చివరికి చెత్త మీద కూడా పన్ను విధించారు. ఇవాళ్టికి రాష్ట్ర అప్పు రూ.9.74 లక్షల కోట్లు. ఇంకా కొన్ని లెక్కలు రావాల్సి ఉంది. తవ్వేకొద్దీ శవాలు బయటపడుతున్నట్టు అప్పులు బయటికొస్తున్నాయి. తలసరి అప్పు రూ.74,790 నుంచి రూ.1,44,336 పెరిగింది. మరోవైపు ఆదాయం 13.2 శాతం నుంచి 9.5 శాతానికి పడిపోయింది. తలసరి ఆదాయం తగ్గింది, తలసరి అప్పు పెరిగింది. మరి డీబీటీ అన్నారు కదా... ఎక్కడికి కొట్టుకుపోయింది? ఎందుకు అప్పు చేయాల్సి వచ్చింది? పేదవాడికి ఉపయోగపడాల్సిన కార్యక్రమాలు చేయలేదన్న విషయం ఈ గణాంకాల ద్వారా చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ చంద్రబాబు వివరించారు.

# రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.
ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు. జగన్ చెప్పే



అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.
ఢిల్లీ ధర్నాలో ఇలా...

కాగా.. "ఏపీలో హింసాకాండ" అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో హింసాకాండ చెలరేగిపో తోందని.. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుయ్యబట్టారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో జగన్ పదేపదే లోకేష్ రెడ్ బుక్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే వైసీపీ అధినేత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయంపట్టుకుందని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

## కుప్పంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

కుప్పంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి
ఎన్టీఆర్ ట్రస్టు తరపున కుప్పంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు
చంద్రబాబు స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టును ముందుకు తీసుకెళుతున్నామన్న భువనేశ్వరి




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆమె కుప్పంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలోని మహిళల కోసం ఎన్టీఆర్ ట్రస్టు తరపున ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. నేడు ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ ట్రస్టు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తండ్రి, దివంగత ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. ప్రారంభోత్సవం అనంతరం ఆమె మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్టు ముందుకు కొనసాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్టును చంద్రబాబు సేవా భావంతో స్థాపించారని వెల్లడించారు. "చంద్రబాబు ఏ స్ఫూర్తితో ట్రస్టును స్థాపించారో... ఆ స్ఫూర్తిని నేను, నా సిబ్బంది ముందుకు తీసుకెళుతున్నాం. కుప్పంలో ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేశాం. మహిళలకు బట్టలు కుట్టడం నేర్పిస్తే వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడతారని మేం భావిస్తున్నాం. కేవలం కుట్టు మిషన్లతోనే మేము ఈ కార్యక్రమాలు ఆపడం లేదు... మరిన్ని ఆలోచనలు ఉన్నాయి. దుస్తుల ఫ్యాక్టరీల వారితో మాట్లాడుతున్నాం... వారికి ఏ మోడల్ దుస్తులు కావాలో వాటిని స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లో శిక్షణ పొందిన వారితో కుట్టించి ఫ్యాక్టరీకి అమ్మేలా చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాదు... వైర్ బుట్టలు, ఇతర చేతి పనుల్లో ఏమైతే మహిళలకు ఆసక్తి ఉంటుందో వాటిలో కూడా శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకెళతాం. శిక్షణ తీసుకున్న మహిళలకు కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి వారిని మరింత ముందుకు తీసుకెళతాం. మహిళలు తమ సంపాదనపై సంతృప్తి చెందేలా మేం చర్యలు తీసుకుంటాం. సంతృప్తికర స్థాయిలో సంపాదించేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. మహిళలకు బాసటగా నిలబడతాం. కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కూలు ఏర్పాటు చేస్తాం. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తాం. కుప్పం నియోజకవర్గంలో నిరుద్యోగ మహిళలకు ఉపయోగపడేలా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ లో పెట్టిన విధంగా ఉచిత ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ను కుప్పంలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం" అని భువనేశ్వరి వివరించారు.

## పరారీలో మదనపల్లె ఘటనలో మాధవరెడ్డి అనే వ్యక్తి

ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మదనపల్లె నుంచి విజయవాడ వెళుతూ రాయచోటిలోని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సిసోడియా సమావేశమయ్యారు. రెవెన్యూ శాఖ రికార్డులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ, మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం ఘటనపై విచారణ కొనసాగుతోందని చెప్పారు. మాధవరెడ్డి అనే వ్యక్తి ఇప్పటికే పరారీలో ఉన్నాడని, మదనపల్లె ఘటనలో నాలుగు బృందాలు విచారణలో పాలుపంచుకుంటున్నాయని వివరించారు. ఈ ఘటనలో ఏడుగురిని విచారిస్తున్నామని సిసోడియా వెల్లడించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక వస్తే అనేక వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ఘటన జరిగిన కార్యాలయంలో పనిచేసే కొందరు సిబ్బందిపై అనుమానం ఉందని తెలిపారు. త్వరలో శాఖాపరమైన చర్యలు చేపడతామని, కొందరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడే అవకాశాలున్నాయని, మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశముందని స్పష్టం చేశారు. మంటల్లో కాలిపోయిన రికార్డుల రికవరీకి అవకాశముందని సిసోడియా పేర్కొన్నారు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో లావాదేవీల రికార్డులు పరిశీలించామని చెప్పారు. 20 ఏళ్ల తర్వాత డి-పట్టాలు ఫ్రీహోల్డ్ లోకి వెళ్లిపోతాయన్న భావనతోనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయని వివరించారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 2.16 లక్షల ఎకరాల భూమి ఫ్రీహోల్డ్ అయిందని, అందులో 4,400 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని అన్నారు. ఫ్రీహోల్డ్ పై ఆయా జిల్లాల కలెక్టర్లు విచారణ చేపట్టారని సిసోడియా తెలిపారు.

## అందుకే జగన్ ఢిల్లీకి వెళ్లారా...?

-మొదటిపేజీ తరువాయి



కెమెరాతో ప్రెస్మీట్‌లు పెట్టడానికి కాదని తేల్చిచెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శుక్రవారం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... అభిమానించినా, అవమానించినా నిలదొక్కుకున్న వాళ్లే రాజకీయంగా ఉండగలరని జగన్ గ్రహించాలని అన్నారు. జగన్ ఇలాగే పోతే ఉన్న 11మంది కూడా ఒక్కరయ్యే ప్రమాదముందని అన్నారు. శ్వేతపత్రంలో చూపిన రూ.9.30 లక్షల కోట్ల అప్పు ఖచ్చితంగా పెరుగుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రతినిధులతో రహస్య చర్చల కోసం ఢిల్లీ వెళ్లానని ధైర్యంగా జగన్ చెప్పొచ్చు కదా? అని అడిగారు. ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించలేనని సభలో చేతులెత్తేసి కోర్టులో ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతారని విమర్శించారు. అసెంబ్లీలో అడగాల్సినవి ఢిల్లీ వెళ్లి అడుగుతాననంటున్నారని ఎద్దేవా చేశారు. కనీసం 30మంది ఎమ్మెల్సీలను మండలికైనా పంపితే వాస్తవాలు తెలుసుకునేవారని చెప్పారు. రాష్ట్రంలో ఈ నిమిషం వరకూ జగన్ ప్రభుత్వంలో పోస్టింగ్‌లో వచ్చినా ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలుగా ఉన్న విషయం గ్రహించాలన్నారు. రాజకీయ హత్యలపై దమ్ముంటే జగన్ వివరాలు బయటపెట్టాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు.

### జగన్ ప్రవర్తన అలా ఉంది: జీవీ ఆంజనేయులు

శవం కనిపిస్తే రాబందు కంటే హీనంగా మాజీ సీఎం జగన్ ప్రవర్తన ఉందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... జగన్‌కు దమ్ముంటే రాజకీయ హత్యలకు సంబంధించిన వివరాలను బయటపెట్టాలన్నారు. జగన్ ప్రతి విషయంలో అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇద్దరు రౌడీలు గొడవ పడితే ఢిల్లీ వెళ్లి గొడవ చేస్తావా ? అని ప్రశ్నించారు. జగన్ బాబాయ్ హత్య నిందితులు తన భార్యతో ఫొటోలు దిగలేదా? అని నిలదీశారు. జగన్‌తో ఫొటోలు దిగిన వారంతా వివిధ కేసుల్లో నిందితులేనని స్పష్టం చేశారు. ఈ లెక్కన జగన్ పై ఎన్ని కేసులు పెట్టాలని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు.

### చెత్త నుంచి విద్యుత్ పుట్టించాం: మంత్రి గొట్టిపాటి

మరోవైపు శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. వారు చెత్తపై పన్ను వేస్తే... తాము చెత్త నుంచి విద్యుత్ పుట్టించామని మంత్రి అన్నారు. చంద్రబాబు దూరదృష్టితోనే నాడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఉందని తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో విద్యుత్ రంగం అస్తవ్యస్థంగా మారిందని మండిపడ్డారు. అనాలోచిత నిర్ణయాలు, పీపీఏల రద్దుతోనే విద్యుత్ లోటు అని చెప్పారు. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని భారమంతా పేద, మధ్యతరగతి వారిపైనే వేశారని గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన

# మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 26)**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నియోజకవర్గం లోని పలు విషయాల పై చర్చించారు.

## మార్కాపురం మెడికల్ కాలేజీని సెంట్రల్ స్కీం క్రింద చేర్చాలని

# పార్లమెంటులో మాట్లాడిన మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)**



ప్రస్తుతం జరుగుచున్న పార్లమెంటు సమావేశాలలో శుక్రవారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వైద్య మౌలికసదుపాయాలు మన సమాజ ఎదుగుదలకు వెన్నెముకని, కనుక క్రొత్త మెడికల్ కాలేజీలు, వైద్యశాలలు, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు అవసరమని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 16.08.2023న నేషనల్ మెడికల్ కమిషన్ వారు 10 లక్షల జనాభికి 100 మెడికల్ సీట్ల పరిమితి విధించినదని, దీని వలన 13 రాష్ట్రాలు కొత్త వైద్య కళాశాలలు, అదనపు సీట్లు పొందటానికి అవకాశం కోల్పోతాయని, దక్షిణ భారతదేశంలో ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. కనుక ఎన్ఎంసి విధించిన పరిమితిని తప్పక సరిచేయాలని కోరారు. దానికి వైద్య శాఖ మంత్రి సమాధానమిస్తూ దేశంలో 2014 లో 387 వైద్య కళాశాలలో 51,348 సీట్లు వుండగా, ప్రస్తుతం దేశంలో 731 వైద్య కళాశాలలో 1,12,112 సీట్లు వున్నాయని, పి.జి. సీట్లకు సంబంధించి 2014 లో 31,185 సీట్లు వుండగా, ప్రస్తుతం 72,627 సీట్లు వున్నాయని, నాణ్యమైన వైద్య విద్యను మనం అందించడంతో ప్రపంచదేశాలలో మన డాక్టర్లు పేరుగాంచడం మనకు గర్వకారణమని, ఎన్ఎంసి విధించిన పరిమితిపై సంబందిత రాష్ట్రాలతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు తెలియజేశారు. అనంతరం ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ కాలంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని, కాని వాటిలో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం క్రింద 3 కళాశాలు మాత్రమే తీసుకున్నారని, ఒంగోలు పార్లమెంటు పరిధిలోని మార్కాపురంలో వైద్య కళాశాల నిర్మాణంలో వున్నదని, 2024–25 కేంద్ర బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన దృష్ట్యా ఈ కళాశాలను సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం క్రిందకు తీసుకరావాలని ఆయన కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌ను ప్రారంభించబోవుచున్నామని తెలియజేశారు.

# ఈవ్ టీజర్స్ కి జెండుబాం ట్రీట్మెంట్ ఇవ్వండి

- బైకలతో పెద్ద శబ్దాలు చేసేవారి సైలెన్సర్ తొలగించండి
- ట్రెవెల్ బస్సులను రొడ్డుకు దురంగా ఆపించండి
- ఆ తాలుక, ఈ తాలుక అని బండ్లమీద రాస్తే కేసులు కట్టండి
- పొదిలి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ అనంతరం మీడియాతో ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 26)**

ప్రకాశంజిల్లా నూతన ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్ట మొదటి సారిగా పొదిలి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాల పై వివరంగా సిఐ, ఎస్ఐలతో ఆయన చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్య, ఈవ్‌టీజర్స్, అడ్డగోలు బైక్ రైడర్స్ పై దృష్టి పెట్టాలని సిఐ మల్లిఖార్జునరావు, ఎస్ఐ జి కోటయ్యను ఆదేశించామన్నారు. వాహనాల పై ఆ తాలుక, ఈ తాలుకా అని ఎవరైనా సరే రాస్తే ఆయా వాహనాలపై కేసులు కట్టండని ఆదేశించామని తెలిపారు. భాధితులతో ఫ్రెండ్లీగా, అభాగ్యులకు అసరగా ఉండాలని తెలిపారు. ఫ్రెండ్లి పోలీసులను కొంతమంది చులకనగా చుస్తున్నారని, వెదవ వేషాలు వేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఈవ్ టీజర్స్‌కు (తరువాయి 4లో...)

# కేన్సర్ రోగికి రెడ్ క్రాస్ సాయం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 26)**

ఒంగోలు మండలం గుండమాల గ్రామానికి చెందిన సింగోతు కోటేశ్వరరావు గత రెండు సంవత్సరాలుగా కేన్సర్ వ్యాధితో బాధపడున్నారు. ఇది నాల్గవ స్టేజీకి చేరింది. గుంటూరులో రేడియేషన్ చికిత్స చేసినా ఫలితం రాలేదు. హైదరాబాద్ లోని పునర్జన్ ఆయుర్వేద ఆస్పత్రిలో గత రెండు నెలలుగా మందులు వాడడంతో కొంత ఉపశమనం కలిగింది. కానీ నెలకు ఇరవై వేలరూపాయల వరకూ కావల్సిరావడంతో రోజు కూలీ పనికి వెళ్లే భార్య సంపాదనతో జీవించే తనకు గత్యంతరం లేక గత సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియాను కలిసి తన గోడును చెప్పుకొన్నారు. తక్షణం స్పందించిన కలెక్టర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మాంటిస్సోరి ప్రకాష్‌ను కేన్సర్ రోగికి సహాయం అందించవలసిందిగా కోరారు. దీంతో 45 రోజులకు సరిపడా మందులకు రూ.20 వేల చెక్కును జిల్లా కలెక్టర్, 4



# ఇసుక స్టాక్ పాయింట్స్ చార్జీలు మాత్రమే ప్రజల వద్ద వసూలు చేయాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 26)**

ఇసుక స్టాక్ పాయింట్ల నిర్వహణ ఖర్చులు తప్ప ప్రజల నుంచి ప్రత్యేకంగా ఇసుక ఛార్జీలు ఏమీ వసూలు చేయడం లేదన్న విషయాన్ని విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాలలోని ఇసుక లభ్యత – నిల్వలు, రవాణా ఛార్జీలు, ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితిపై సంబంధిత అధికారులతో ఆమె చర్చించారు. నూతన ఇసుక విధానంలో భాగంగా స్టాక్ పాయింట్ల నిర్వహణకు తప్ప ఇసుక కోసం ప్రత్యేకంగా ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదన్న విషయంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. స్టాక్ పాయింట్ నుంచి ఒకే ప్రదేశానికి సరఫరాలో రవాణా ఛార్జీల పరంగా వ్యత్యాసం లేకుండా త్వరలోనే ట్రాన్స్‌పోర్టర్లతో (తరువాయి 4లో...)

# ఆక్రమణల పై సర్వే

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 26)**

కనిగిరి పట్టణంలో ఆక్రమణల తొలగింపుకు అధికారులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఇప్పటికే మున్సిపల్ అధికారులు ఓవి రోడ్డు, పామూరు రోడ్డు, చెప్పుల బజారులో ఆక్రమణలు తొలగించారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని బొడ్డు చావిడి సెంటర్, చెప్పుల బజారులో కూడా ఆక్రమణ లపై సర్వే నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు, డ్రైనేజీ కాలువల్లో కొలతలు తీశారు. మున్సిపల్ అధికారులు సర్వే చేస్తుండడంతో ఆక్రమణదారులు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణ జనాభా పెరగడంతో పాటు వాహనాల సంఖ్య మరింత పెరగడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రోడ్లు అప్పుడప్పుడు హైదరాబాద్ ట్రాఫిక్‌ను తలపిస్తుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆక్రమణల తొలగింపు పై పాలకులు, అధికారులు దృష్టి సారించారు. కొట్ల బజారులో మున్సిపల్ అధికారులు కొలతలు తీసుకోవడంతో ఆక్రమణల తొలగింపుకు మార్కింగ్ ఎప్పుడు ఇస్తారు, ఎంత వరకు తీసుకుంటారో అనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. అయితే ఈ సర్వే పై





టిపిఓ వివేకానంద్ ను వెలుగు పత్రిక ప్రశ్నించగా ఉన్న రోడ్డు, డ్రైనేజీ కాలువల కొలతలు మాత్రమే తీశామని, 4

# వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి

## ఘనస్వాతం పలికిన టిడిపి నేతలు

**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 26)**

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి దర్శనం చేసుకొని శుక్రవారం పెద్ద దోర్నాలకు రావడంతో మండల టిడిపి కన్వీనర్ యేర్వ మల్లికార్జున్‌రెడ్డి, టిడిపి నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, కొప్పుల.వెంకటసుబ్బారెడ్డి, పూలమాలవేసి శాలవతో ఘనంగా సత్కరించారు. దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామ సమీపంలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను ప్రాజెక్ట్ ఈఈ పురర్ధన్‌రెడ్డి, డిఈ, ఏఈ, (తరువాయి 4లో...)



# ఈవ్ టీజర్స్ కి జెండుబాం ట్రీట్మెంట్ ఇవ్వండి







పోలీస్ జెండు బామ్ ట్రింట్మెంట్ ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటామని, రాజకీయలకు అతీతంగా బాధితపక్షంగా ఉంటామని తెలిపారు. అనంతరం స్టేషన్ పరిసరాలను, పోలీస్ పెట్రోలు బంకు, సిఐ కార్యాలయంగా రూపుదిద్దుకుంటున్న పాత



పోలీస్ స్టేషన్ వద్ద ఎస్పీ కలయతిరిగారు. పోలీస్ సిబ్బంది పిల్లలతో కాసేపు ఆహ్లాదంగా గడిపారు. పోలీస్ పెట్రోల్ బంక్‌ను పరిశీలించడంతో పాటు పాత పోలీస్ స్టేషన్ పరిశీలించి దీనిని అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# ఇసుక స్టాక్ పాయింట్స్ చార్జీలు మాత్రమే ప్రజల వద్ద వసూలు చేయాలి



సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కాగా ప్రస్తుతం జిల్లాలో 26 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు అధికారులు ఆమెకు వివరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ మురళీమోహన్, డిటిసి సుశీల, ఒంగోలు ఆర్‌డిఓ జివి సుబ్బారెడ్డి, గనుల శాఖ నుంచి రాయల్టీ ఇన్స్‌పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగికి రెడ్ క్రాస్ సాయం



రెడ్ క్రాస్ అధ్యక్షురాలైన తమీమ్ అన్సారియా చేతుల మీదగా రోగి భార్యకు శుక్రవారం ప్రకాశం భవనంలో అందచేయడం జరిగింది. తక్షణం స్పందించిన రెడ్ క్రాస్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు, ఏఓ సుధాకర్‌రావు, అడ్మిన్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల పై సర్వే

తామేమీ చేయడం లేదని ఇప్పటికి 20 మంది విలేకరులు ఫోన్ చేశారని చెప్పడం గమనార్హం.



# నాడు రివర్స్ టెండర్ పెట్టి 11తో సరిపెట్టుకుంది మీరు కాద జగన్

## టీడీపీ జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

రాష్ట్ర ప్రజానీకం 151లో ముందు 1 గాని ఆఖరి 1 గాని తీస్తారు అనుకుంటే మద్దెలో 5 తీశారు గుర్తు పెట్టుకోండని, నాడు రివర్స్ టెండర్ పెట్టిన మీకు 11తో ప్రజలు సరిపెట్టారని టీడీపీ జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.



**నాడు నేడు**

రాష్ట్ర వాటా చెల్లించి రైల్వే కనెక్టివిటీ పెంచితే జనానికి సౌకర్యం వ్యాపార వృద్ధి కూడా జరుగుతుంది. అయితే రాష్ట్ర వాటా చెల్లించే బదులు ఆ నిధులు జనానికి పంచితే ఓట్లు వస్తాయి అనే ధోరణిలో ఉండేది నాటి జగన్ సర్కార్. నేటి ఎన్డీయే ప్రభుత్వం హయాంలో ఆ తీరు ఉండదు అనుకుంటా. రాజధాని అమరావతి రైల్వే లైన్‌కి వెయ్యి రూపాయలు ఇచ్చిన కేంద్రం ఎన్నికల తరువాత 2 వేల కోట్లతో అమరావతి రైల్వే లైన్ అభివృద్ధి కి సహకారం నిన్న రైల్వే పై స్పష్టత. రాష్ట్రానికి మొత్తం 9 వేల కోట్లు కేటాయింపులు. పార్లమెంటు లో విపక్ష నిరసనలు చూశాక నిన్న బీహార్‌కి కేటాయింపులు ఆంధ్రాకు అప్పులు అని రాసిన సాక్షి నేడు బీహార్‌కి పకోడి ఆంధ్రాకు జిలేబి అని రాయాల్సిన దుస్థితి.

**మద్యం పై శ్వేతపత్రం**

పేదలపక్షం అని ప్రచారం చేస్తూ పేదవాడి జేబుకి చిల్లు పెట్టి పేదవాడి ఆరోగ్యం పణంగా పెట్టి పేదవాడి బలహీనత ఆసరాగా నాసిరకం మద్యంతో నాటి వైసీపీ ప్రభుత్వం ప్రత్యక్ష వ్యాపారం. వైసీపీ పార్టీకి భారీ ఆదాయం ఇదే జగన్ కిక్కు విధానం. కిక్కు లెక్క తేల్చాల్సిందే!

**తొందరేల**

వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన 7 నెలల తర్వాత అమ్మఒడి ఒక్కరికే ఇచ్చిన జగన్ తల్లి దీవెన మాత్రం ఇపుడే అమలు చేయాలి అనే ధోరణి ఆయన వైఖరికి నిదర్శనం.ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం అని అయితే ఇపుడే కాదు అంటూ లోకేష్ గారు స్పష్టతఇచ్చినారు. ఆర్థిక పరిస్థితి కుదుటపడేవరకు పాలన గాడిన పడేవరకు అదనపు సంక్షేమం జోలికి పోకపోవడం రాష్ట్రానికి మంచిదే. అదే జగన్ గెలిచి ఉంటే దేశం మొత్తం బటన్ బాట పట్టేది దేశం మొత్తం ఆర్థిక నాశనం అయ్యేది. జగన్ ఓటమితో మన రాష్ట్రమే కాదు దేశం కూడా సేఫ్!

**జంతర్‌మంతర్**

తన పాలనలో ధర్మం నాలుగు పాదాలతో నడిచింది అనే తరహాలో జగన్ వైఖరి. 36 మంది దాడుల బాధితుల వివరాలు విలేఖరులు అడిగితే సమాధానం లేదు. ఢిల్లీలో మీడియా అడిగితే ఫ్యాన్స్ జై జగన్ నినాదాలు జగన్ దాటవేత ధోరణి. జగన్ పార్లమెంటు బయట భాజపా వ్యతిరేక పార్టీ నేతల మద్దతు పార్లమెంటులో భాజపాకు మద్దతు. ఇదో వింత ధోరణి.

**అ'శాంతి'**

రాష్ట్రంలో 'శాంతి' స్థాపన కోసం జగన్ ఢిల్లీ డ్రామా సిబిరం దగ్గరలో దేవాదయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి భర్త మదన్ నిరసన చేయడం కొసమెరుపు. ఇంకా జగన్ మీరు చెప్పినట్టే గట్టిగా 5 సంవత్సరాలు కాదు 10 సంవత్సరాలు కళ్ళుమూసుకోండి. రాష్ట్రం మరో సింగపూర్‌గా తయారు అవుతుంది అని రసూల్ అన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి



అధికారులతో మాట్లాడి టెన్నల్ స్వరంగాన్ని పరిశీలించారు. ఇంకా మీకు ఏదైనా సమస్య ఉంటే ఆ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చెబుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, షేక్ మంజూరు భాష, బొచ్చు వీరారెడ్డి, చిట్యాల గురువారెడ్డి, బట్టు రుతిక్‌రెడ్డి, కొప్పుల చెంచిరెడ్డి, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా జడ్జి ఏ భారతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

ప్రకాశం జిల్లా జడ్జి ఏ భారతిని నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్ శుక్రవారం జిల్లా కోర్టు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేసి భాదితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయడంపై ఇరువురు చర్చించారు. న్యాయ, పోలీసు శాఖల సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ జిల్లా జడ్జికి తెలిపారు.

# కలెక్టర్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్ శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన దామోదర్‌ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందనలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయం, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

# వెంగళరావుకు డాక్టరేట్

## అభినందనలు తెలిపిన వివిధ ప్రజా సంఘాలు, దళిత సంఘాల నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

విద్యార్థి దశ నుండి సామజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ నాలుగు దశాబ్దాలుగా పేద వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగుతున్న అంబేద్కర్ వాది, విద్యావేత్త, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన హెచ్ఎస్‌సి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అవార్డును బుధవారం హైదారాబాద్‌లోని హెచ్ఎస్‌సి నేషనల్ క్యాంపస్ ఆడిటోరియం ప్రేయర్ హాల్ నందు పొందిన సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ నుండి ఎంఆర్‌పిఎస్, మాల మహానాడు నుండి ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి టి రాజేంద్ర, పీవీరావు, మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దారా అంజయ్య, మాల భేరి యువజన విభాగం అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి ప్రీతం, మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొందుగుల చైతన్య, మాజీ అధ్యక్షుడు, డప్పు, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగ్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ, దళిత హక్కుల సాధన సమితి కన్వీనర్ ముప్పవరపు గోపి, వివిధ ఉద్యోగ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, జైభీమ్‌లు సామాజిక ఉద్యమాభివందనాలు, శుభాకాంక్షలు తెలియజేసారు.

# మద్దిపూడి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## విచారణలో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి







(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 26)

మద్దిపూడి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీసు స్టేషన్‌లోని లాకప్, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జిడి, రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలన్నింటిని పరిశీలించారు. పని చేయుచున్న సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ పని తీరు గురించి ఆరాతీశారు. స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, స్టేషన్ రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు విజబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారి పై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో సింగరాయకొండ సీఐ రంగనాథ్, కొండేపి సీఐ పాండురంగారావు, పొదిలి సీఐ మల్లికార్జునరావు, జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు, కొండేపి ఎస్ఐ కృష్ణబాజి బాబు, మద్రిపూడి ఎస్ఐ శివ బసవరాజు, పొదిలి ఎస్ఐ జి కోటయ్య, సిబ్బంది ఉన్నారు.

# క్రియాశీలక సభ్యత్వం నమోదు మన భాద్యత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

జాతీయ మీడియా ప్రతినిధి, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో ఆరో డివిజన్ నాయకుడు కెవిఆర్ ఆధ్వర్యంలో డివిజన్‌లో జనసేన మద్దతుదారులకు జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసారు. నెల్లూరు సిటీ అబ్జర్వర్ గునుకుల కిషోర్, జనసైనికులు భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల బాధ్యత అని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జెండా పట్టి నడుస్తున్న జన సైనికులను ఏ విధంగా కాపాడుతున్నారో అనే దానికి నిదర్శనంగా ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు ఉందన్నారు. కుటుంబ పెద్ద కోల్పోయిన కార్యకర్తలకు జనసేన పార్టీ తరఫున రూ.5 లక్షలు ఇవ్వడం ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ తరఫున పనిచేస్తున్న కార్యకర్తలందరూ ఈ కార్యక్రమం గర్వంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. క్లిష్టమైన పొత్తును ఏర్పరిచి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, పోలవరం పూర్తయితే ఎన్నో లక్షల ఎకరాలకి నీరు అందే పరిస్థితి ఉన్నందున రూ.12 వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి విడుదల చేయించడానికి కీలకపాత్ర వహించిన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించటానికి, అదే విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేయడంలో సఫలీకృతులు అవుతారని ప్రజలందరూ నమ్మారన్నారు. దానికి అనుగుణంగానే ఆయన అడుగులు పడుతున్నాయని ప్రజలందరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమేదు చేసుకుని మరింత మద్దతు చేకూర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్న కేవీఆర్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట దొంగల హల్చల్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 26)

మార్కాపురంలో అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు. స్థానిక గడియారస్థంభం వద్ద ఉన్న హోల్ సెల్ పూల దుకాణంలో దొంగలు చోరీకి తెగబడ్డారు. దుకాణం షటర్ తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న సుమారు రూ. 1.50 లక్ష నగదు అపహరించినట్లు దుకాణ యజమాని ఖాజాహుస్సేన్ పోలీసులకు పిర్యాదు చేశాడు. దొంగతనం జరిగిన షాప్ ఎదురుగానే పోలీసు స్టేషన్ ఉండడం గమనార్హం. అయితే బాగా తెలిసిన వారే చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అనారోగ్యంతో ఉన్న చిన్నారికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు 29వ డివిజన్ రాజాపానగల్ రోడ్డు 10వ లైన్లో నివాసం ఉంటున్న షేక్ షరీఫున్ కూతురి ఒక సంవత్సరం బిడ్డ అనారోగ్యంతో రవి తల్లి పిల్లల హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి అక్కడికి వెళ్లి చిన్నారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ నిరుపేద కుటుంబానికి రూ.3,000ల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఆమెతో పాటు గుంజి విజయలక్ష్మి, డివిజన్లోని నాయకులు ఉన్నారు.

# నెరవేరనున్న నిప్పో కాలనీ వాసుల 40 ఏళ్ళ కల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

నెల్లూరు రూరల్ 28వ డివిజన్‌లో 40 సంవత్సరాల నిప్పో కంపెనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. నిప్పో ఫ్యాక్టరీ వెనకాల ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పార్కుకు శనివారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపునేని రాజా నాయుడు , 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్యలు కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానికులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు తప్పక హాజరు కావాలని 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చెక్క సాయి సునీల్ ఓ ప్రకటనలో కోరారు.

# ఆర్ఎస్ఆర్‌ను పరామర్శించిన విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి

## త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

అనారోగ్యంతో నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన 20వ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్)ను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం మెడికవర్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. ఈ మేరకు ఆర్ఎస్ఆర్ ఆరోగ్యం అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమయంలో భయపడకుండా ధైర్యంగా ఉండాలని ఆర్ఎస్ఆర్ కు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి సూచించారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రావు శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసునాయుడు, స్టేట్ మాజీ ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునపాటి రమేశ్ రెడ్డి, సీహెచ్ సూరిబాబు, షేక్ ఆలీ , ఆర్.అమర్, వారాల లక్ష్మీ నారాయణ, దాసరి రాజేష్ బాబు, జూబేర్ భాయ్, తదతరులు ఉన్నారు.

# కెరియర్ గైడెన్స్ పై ఎస్ఐ బాజీరెడ్డి అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 26)

ఉలవపాడు గ్రామ పరిధిలోని స్థానిక జీవీఎస్ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందు కెరియర్ గైడెన్స్ పై ఉలవపాడు ఎస్ఐ బాజిరెడ్డి విద్యార్థులను మోటివేట్ చేసారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మత్తు పానీయాలకు, గంజాయి, ధూమపానం ఇతర దుర్ వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్స్ కళాశాలకు తేరాదనీ, సెల్ ఫోన్ కు ఎడిక్ట్ అయితే జీవితం నాశనం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులని, గురువులని గౌరవించాలని కెరీర్‌లో మంచి లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని అందుకునే వరకు ప్రయత్నం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ మహమ్మద్ రఫీ, లైబ్రరీ అధ్యాపకులు హనుమంతరావు విద్యార్థులను మోటివేట్ చేసారు. అనంతరం ఎస్ఐ బాజిరెడ్డి ని కళాశాల సిబ్బంది దుశ్శాలువాతో సత్కరించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 26)

ఉలవపాడు గ్రామ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ కార్యక్రమం భాగంగా సాంకేతికత డిజిటలైజేషన్ కు ప్రామాణికంగా శుక్రవారం పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కొన్ని వారు తయారు చేసిన పరికరాలను ప్రదర్శించడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు ఐఎఫ్పి లను ఉపయోగించి పాఠాలను సులభతరంగా బోధించడం నేర్చుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఓ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 30న ఎంప్లాయిమెంట్ ఆఫీసులో జాబ్ మేళా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 26)

ఒంగోలు ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కెఎల్ గ్రూప్ ప్రత్యేకంగా అమెజాన్ రిటైల్ రంగంలో ఉద్యోగావకాశానికి సంబంధించి కంపెనీలో ప్యాకింగ్, పికింగ్, స్కానింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ సెక్టార్‌లలో వివిధ రకాల ఖాళీలను భర్తీచేయుటకు ఏదైనా విభాగంలో ఐటిఐ, డిప్లమో, టెన్త్, ఇంటర్మీడియేట్ ఏదైనా డిగ్రీ చదువులు పూర్తి చేసిన వారికి జిల్లా ఉపాధి కార్యాలయంలో 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జీతం నెలకు రూ.16,975 టేక్ హెూమ్, ఉండడానికి నివాసం, రవాణా ఖర్చులు, ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకలు ఇవ్వటం జరుగుతుందని టి భరద్వాజ్ తెలిపారు. జిల్లాలోని 18 నుండి 35 మధ్య గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఇంటర్వ్యూకు ఆధార్‌కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీసు పని సమయాలలో 08592 - 281776న సంప్రదించాలని కోరారు.

# స్మశాన వాటిక స్థలం కేటాయించాలి


## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 26)

కనిగిరి పట్టణంలో ముస్లింల కోసం స్మశాన వాటిక కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కనిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి జాన్ ఇర్విన్‌కు తెలిపారు. శుక్రవారం కనిగిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలోని ఆర్డిఓ జాన్ ఇర్విన్‌కు కనిగిరి పట్టణంలోని తూర్పు భాగాన ఎన్జీవో కాలనీ, శివనగర్ కాలనీ, రాజీవ్ నగర్, బీసీ కాలనీ, తదితర ప్రాంతాలల్లో సుమారు 10 వేలు మంది ముస్లిం సోదరులు కలరని తెలిపారు. కనిగిరి పట్టణంలో ఒంగోలు రోడ్‌లో చాలా చిన్న స్మశాన వాటిక కలదు. తూర్పు భాగాన ఉన్న కాలనీ ఇళ్లలో నుండి చనిపోయిన వారిని ఒంగోలు రోడ్డులోని స్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే చాలా దూరంగా ఉంటూ ఇబ్బంది పడుతున్నారు. కనుక ముస్లిం సోదరుల కోసం ప్రత్యేకంగా తూర్పు దిశలో స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఆర్డిఓ జాన్ ఇర్విన్ సానుకూలం గాను స్పందించి స్మశాన వాటిక స్థల కేటాయింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

# ఆగస్టు మొదటి వారంలో మద్రిపూడి మండల మాదిగ భవన కార్మికుల సమ్మేళన సభ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 26)

మండల కేంద్రమైన మద్రిపూడిలో ఆగస్టు మొదటి వారంలో మండల స్థాయి మాదిగ భవన కార్మికుల సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు ప్రతి మాదిగపల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలన్నారు. అంతే కాకుండా జెండా దిమ్మెలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అందులో భాగంగా ఈ నెల 24వ తేదీన మందకృష్ణ మాదిగ సర్కులర్ ప్రకారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో జిల్లాస్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంజెఎఫ్ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో వర్గీకరణ విషయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించాలన్నారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణను వెలువరించే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో జరిగిన సమావేశంలో చర్చించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి భవన కార్మికుల సమ్మేళన సభకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ తప్పకు హాజరుకావాలని సభను జయప్రదం చేయాలని బాబురావు మాదిగ కోరారు.

# విధుల్లో సమయపాలన నిర్దిష్టంగా పాటించండి

## కమిషనర్ సూర్యతేజ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పనులలో ప్రతిరోజు నిర్దిష్టమైన సమయపాలనను కార్మికులంతా పాటించేలా పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక తడికల బజార్, తోటబడి, పత్రి వారి వీధి, స్టోన్ హౌస్ పేట, కాంతమ్మ ఆశ్రమం, ఏసీ నగర్ తదితర ప్రాంతాల్లోని మస్టర్ పాయింట్లను కమిషనర్ శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలోని సిబ్బంది క్రమం తప్పకుండా మస్టర్ పాయింట్లలో హాజరు వేయించుకోవాలని, కార్మికులంతా నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అనంతరం తోటబడి, పప్పుల వీధి, వాటర్ ట్యాంక్ లలోని తాగునీటి పంపింగ్ స్టేషనులను కమిషనర్ పరిశీలించారు. పంపింగ్ స్టేషన్లో తాగునీటి నాణ్యత పరీక్షలను ప్రత్యక్షంగా కమిషనర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిరోజు నిర్దేశించిన సమయానికి తాగినీటి సరఫరా ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, షిఫ్టులవారీగా క్రమం తప్పకుండా వాల్వ్ ఆపరేటర్లు విధులు నిర్వర్తించేలా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ను కమిషనర్ సందర్శించారు. టికెట్ కౌంటర్ వద్ద కమిషనర్ ప్రత్యక్షంగా ఐదు రూపాయల టికెట్ కొనుగోలు చేసే పార్క్ లోపలికి ప్రవేశించారు. పార్కులో నిరుపయోగంగా, శిథిలావస్థలో ఉన్న ఫౌంటైన్లను పరిశీలించి, గతంలో వినియోగిస్తున్న మ్యూజికల్ నైట్ ఫౌంటెన్ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ క్రీడా వస్తువులు, వ్యాయామ పరికరాలను పరిశీలించి వాటి పునరుద్ధరణకు అవసరమైన మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పార్కు నేమ్ బోర్డ్ ను విద్యుత్ వెలుగులతో ఉండేలా నూతనంగా రూపొందించాలని సూచించారు. పార్కులోని పిచ్చి మొక్కలు, వ్యర్థాలను పూర్తిగా తొలగించి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. పార్కులోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ తీరు, చిన్నపిల్లల కోసం స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో తీసుకుంటున్న రక్షణ చర్యలు, పూల్ లో వినియోగిస్తున్న నీటి ప్రమాణాలను అధికారులను అడిగి కమిషనర్ తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, సిబ్బంది, శానిటేషన్ విభాగం సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. నగర పర్యటనలో భాగంగా గురువారం రాత్రి కమిషనర్ వివిధ ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ వీధి దీపాల పనితీరున, రాత్రి పూట శానిటేషన్ ను పరిశీలించారు. కొన్ని కూడళ్ళలో తక్కువ వెలుగు ఇచ్చే దీపాలు ఉండటం గమనించిన కమిషనర్, అత్యంత కాంతిని అందించు దీపాలను వాటి స్థానంలో అమర్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వైరింగ్ లోపాలు, కాలిపోయిన దీపాల స్థానంలో నూతన విద్యుత్ దీపాలను వెంటనే అమర్చాలని, నగరవ్యాప్తంగా విద్యుత్ దీపాల వెలుగుకు ఎక్కడ అంతరాయం వాటిల్లకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ విద్యుత్ విభాగం డి ఈ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 26)

పొదిలి పట్టణంలోని ఎస్వికెపి డిగ్రీ కళాశాల నందు పూర్వపు విద్యార్థి అయిన పొదిలి ఎస్ఐ జి కోటయ్య విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థినీ, విద్యార్థులు సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. అదే విధంగా మంచి భవిష్యత్తు కోసం ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని విద్యార్థులు అభివృద్ధి చెందాలని పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని మీ చుట్టుపక్కల ఉన్న స్నేహితులకు, గ్రామస్తులకు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంఘా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్సిడీ విత్తనాలను రైతులు ఉపయోగించుకోవాలి




(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 26)

మండలంలోని చిన్నదోర్నాల గ్రామంలో 30శాతం రాయితీ పై కంది ఎల్ఆర్జి 52 రకాన్ని చిన్న దోర్నాల గ్రామ సర్పంచ్ గుండారెడ్డి పోలమ్మ చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతు దోర్నాల మండలానికి 10 క్వింటాలు కందులు మంజూరు అయినట్లు తెలిపారు. కావలసిన రైతులు పట్టాదారు పసుపుస్తకం, ఆధార్ కార్డు నకలు,ఫోన్ నెంబర్ తీసుకొని, రైతులు రైతు సేవ కేంద్రంలో పేర్లను నమోదు చేయించుకొని కంది విత్తనాలు పొందాలని తెలిపారు. కంది విత్తనాలు పూర్తి ఖరీదు కేజీ రూ.139.80 అయితే రాయితీ రూ.41.94, రైతువాట 97.86 అయితే 30 శాతం రాయితీ పై పంపిణీ చేస్తున్నట్లు, కావలసిన రైతులు కంది విత్తనాలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యం రాజేంద్ర ప్రసాద్, వీఆర్ఓ ధనంకుల రామయ్య, గ్రామ రైతులు జి వెంకటరెడ్డి, గుండారెడ్డి కాశిరెడ్డి, ఎంపిటిసి చింతలచెరువు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ యాక్ట్, హత్య, అత్యాచార కేసుల్లో రిలీఫ్, ఎంప్లాయిమెంట్ ఇవ్వండి

### విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని సమావేశపరచండి

### జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేసిన దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన హత్య, అత్యాచారం కేసుల్లో బాధితులకు రిలీఫ్, పెన్షన్, ఎంప్లాయ్మెంట్, వ్యవసాయ భూమి ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను డిమాండ్ చేశారు. శుక్రవారం నాగేంద్ర కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలెక్టర్ ఛాంబర్లో కలిసి మాట్లాడారు. బాధిత కుటుంబాలకు 90 రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే కలెక్టరేట్ అధికారులు రెండు సంవత్సరాలయినా రిలీఫ్ ఇవ్వటం లేదన్నారు. జిల్లాలో ఒక్క కేసులో కూడా అడిషనల్ రిలీఫ్ కింద బాధితులకు వ్యవసాయ భూమి ఇవ్వలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2021 ఫిబ్రవరి 4న అమరావతిలో జరిగిన స్టేట్ లెవెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో అత్యాచార బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానించారన్నారు. ఈ మేరకు అన్ని కలెక్టరేట్లకు సర్కులర్ జారీ అయిందన్నారు. కానీ ప్రకాశం జిల్లాలో మాత్రం అత్యాచార బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు మంజూరు చేయడం లేదన్నారు. హత్యలకు గురైె కుటుంబ యజమానిని కోల్పోయి, కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు భారత ప్రభుత్వం చేసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం ఇవ్వాల్సిన రిలీఫ్ ఇచ్చేందుకు ప్రకాశం జిల్లా కలెక్టరేట్ అధికారులకు మనసు రావడం లేదన్నారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యకు గురైన మొలతోటి వెంకటరావు కేసులో హతుని భార్య మాధవికి రిలీఫ్ పెన్షన్ మంజూరు చేయాలని, మైనర్ కుమారుడికి ఉద్యోగం మంజూరు చేయాలని నాగేంద్ర కోరారు. జనవరి 21న విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని, 3 నెలలకు జరగాల్సిన సమావేశం 6 నెలలైనా జరగలేదన్నారు. నీలం నాగేంద్ర ప్రస్తావించిన అంశాలను విన్న కలెక్టర్ తమీం అన్సారియా మాట్లాడుతూ మొలతోటి వెంకట్రావు కేసులో మొదట పెన్షన్, రిలీఫ్ ఇస్తామని చెప్పారు. త్వరలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తేదీ ప్రకటిస్తామని తెలిపారు. నీలం నాగేంద్ర వెంట, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దర్శి నియోజకవర్గ దళిత నాయకులు గర్నెపూడి యోహాను, మక్కెన వర కుమార్ తదితరులు ఉన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం 24 మంది పోలీసులు వారి యొక్క సమస్యల గురించి(ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను కూలంకుషంగా విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవియన్స్ డే ను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సిబ్బంది సమస్యలపై జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌డే ను నిర్వహించడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో కోవూరు బాలికల హాస్టల్‌లో వెలుగులు

### విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇన్వెర్టర్ వితరణ

### నాయకురాలిని కాను సేవకురాలిని అని చాటి చెప్పిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కోవూరు, జులై 26)

"నేను మీ పై పెత్తనం చేయడానికి వచ్చిన నాయకురాలిని కాదు". "మీకు సేవ చేయడానికి వచ్చిన సేవకురాలిని" అని ఎన్నికల ప్రచారం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పిన మాటలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అక్షరాల ఆచరణలో పెడుతున్నారు. వట్టి మాటలు కట్టి పెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టోయ్ అన్న గురజాడ వారి మాటల స్ఫూర్తిగా ఎన్నికలలో యిచ్చిన ప్రతి హామీ అమలు దిశగా అడుగులేస్తున్నారు. మొన్నకు మొన్న విద్యా కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కోవూరు నియోజకవర్గ కేంద్రంలోని బాలికల పాఠశాలకెళ్ళారు. కరెంటు పోయినప్పుడు చదువుకోవడానికి సమస్యగా వుందని హాస్టల్ విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇన్వెర్టర్ ఏర్పాటు చేయమని మొరపెట్టుకున్నారు. అసలే వానాకాలం ఊరికూరికే పవర్ కట్ అవ్వడమనేది సహజం. పైగా హాస్టల్స్‌లో వుండేది నిరుపేద బిసి,ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాయంత్రానికి హాస్టల్ లో ఇన్వెర్టర్ ఫిట్ చేయాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించడం. స్థానిక టిడిపి నాయకులు మల్లారెడ్డి పర్యవేక్షణలో తెల్లారేకల్లా హాస్టల్ ఇన్వెర్టర్ ఫిట్ చేసేయడంతో హాస్టల్ బాలికల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చీకటి మయమై చదువులకు ఆటంకంగా వున్న కోవూరు బాలికల హాస్టల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. హాస్టల్ విద్యార్థినుల చీకటి సమస్యకు ఇన్వెర్టర్ ఏర్పాటుతో వెలుగులు నింపిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఔదార్యం పట్ల కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# హోంమంత్రి వంగలపూడి అనితను కలిసిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 26)

అమరావతి సచివాలయంలోని హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యర్రగొండ పాలెం మండలం వాదంపల్లి గ్రామంలో ఎన్నికల అనంతరం ఏర్పడిన గొడవలలో 28 మంది పై రౌడీషీట్లు తెరవడం జరిగిందని, వారిపై ఉన్న రౌడీ షీట్లను తీసివేసి కేసు కొట్టివేయాలని ఆయన కోరారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 26)

వ్యవసాయ అనుబంధ విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ నిషేధిత పురుగుమందుల అమ్మకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పురుగుమందు దుకాణ యజమానులకు ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు హెచ్చరించారు. మార్కాపురంలోని నవత, వీఆర్ యల్, క్రాంతి పలు రవాణా సరకు దుకాణాలను ఏవో తనిఖీ చేశారు. ప్రభుత్వ నిషేధిత పురుగుమందుల అమ్మకాలు రవాణా చేయకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయన్నారు.

# సైనికుల దేశభక్తి, త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి

### నెల్లూరు తాతయ్య బడిలో కార్గిల్ దివస్ రజతోత్సవ కార్యక్రమం

### సైనికులకు నివాళిగా మొక్కలు నాటిన విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

సైనికుల ధైర్యం, త్యాగం, దేశభక్తిని యువతరం ఆదర్శంగా తీసుకుని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాల పునాదుల మీదే భారతదేశ శాంతి, సౌఖ్యాలు ఆధారపడి ఉన్నాయని, వారి స్ఫూర్తిని ప్రేరణగా తీసుకుని యువతరం అవినీతి, నిరక్షరాస్యత, సామాజిక – లింగ వివక్షల వంటి సామాజిక జాడ్యాలను రూపు మాపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని తాతయ్య బడిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులుగా పుస్తకాలను అందజేశారు. కార్యక్రమ అనంతరం కార్గిల్ అమర వీరులకు నివాళిగా, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. కార్గిల్ విజయ దివస్ రజతోత్సవాలను పురస్కరించుకుని నాటిన ఈ మొక్క నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొంది జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అమ్మ పేరిట ఒక మొక్క నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, నెల్లూరు డివిజన్ సామాజిక వన విభాగం, శుభమస్తు షాపింగ్ మాల్, వారధి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సాగుతున్న అమ్మ పేరిట మొక్క కార్యక్రమాన్ని ఈరోజు కోటమిట్ట కృష్ణమందిరం వద్ద గల ప్రాథమిక పాఠశాల, వెంగళరావునగర్ లో ఉన్న తాతయ్య బడిలో నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అసెంబ్లీ సందర్శనకు వచ్చిన విద్యార్థులతో మాటామంతి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సందర్శనకు పలువురు విద్యార్థినులు వచ్చారు. ఈ సందర్భంగా సందర్శనకు వచ్చిన విద్యార్థినులతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థినులు ఆయనతో సెల్ఫీలు దిగి వారి ముచ్చట తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి విద్యార్థినులతో మాట్లాడుతూ మీరు చూసిని ఈ అసెంబ్లీని అందరికి వివరించాలన్నారు.

## జల వనరుల శాఖ మంత్రి

### డాక్టర్ నిమ్మల రామానాయుడుని కలిసిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 26)

అమరావతి సచివాలయంలోని జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును కలిసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండలంలో ఉన్న తీగలేరు టి 5 కెనాల్‌కు తొందరగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభిచాలన్నారు.

## ఎస్సీ, ఎస్టీ క్రైస్తవులను కాపాడాలి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 26)

ఉలవపాడు మండల పరిధిలో ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీకి చెందిన వారు ఎస్సీ, ఎస్టీ లను టార్గెట్ చేసి వారిని, రాజ్యాంగంలో ఉన్న హక్కులను వారికి దూరం చేయటం కోసం, చర్చ్‌లకు పోతున్న ఎస్సీ, ఎస్టీ ప్రజల ఫోటోలు తీసి మండలలో తహశీల్దార్ కార్యాలయంలో ఇస్తున్నారని రాడికల్ పార్టీ అఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎండ్లూరి బాలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దాని వలన ఎస్సీ, ఎస్టీ లు రిజర్వేషన్ కోల్పోతారన్నారు. వాళ్ళ పైన దోపిడీ కులాలు దాడి చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ వీళ్లకు వర్తించదన్నారు. కేంద్రంలో బిజెపి వారు, దళిత, క్రైస్తువులను టార్గెట్ చేసిందన్నారు. ఇది మన క్రైస్తవులు అర్థం చేసుకొని విద్యావంతులు, మేధావులు ఆలోచించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు క్రిష్టియన్స్ గా మరితే బిసిల్లోకి వెళతారు. అప్పుడు అంబేద్కర్ వారికి ఇచ్చిన హక్కులు అన్ని కోల్పోతారన్నారు. మతం మారితే కులం పోవటం లేదు అనే విషయం మన అందరికీ తెలుసు కాబట్టి ఎస్సీ, ఎస్టీలు క్రిష్టియన్స్‌గా మారిన ఎస్సీ ఎస్టీలుగానే గుర్తించాలన్నారు. దీని పై మన ప్రజలను చైతన్యం దానిని సాధించుకోవాలి. ఎస్సీ, ఎస్టీలు లు బుద్ధిష్టలుగా మారినా వారిని ఎస్సీ, ఎస్టీలు గానే రాజ్యాంగం గుర్తిస్తుందన్నారు. కాబట్టి దళిత క్రిస్టియన్స్‌కి ఎస్సీ, ఎస్టీ హోదా సాధించాలని కోరుకుంటున్నాము. ఎస్సీలు చాలా నష్టపోతారు. ఈ నష్టాన్ని పూడచగలరా, దళితుల మీద కపట ప్రేమ చూపిస్తున్నటు వంటి వాళ్ళు, రిజర్వేషన్ మారినంత మాత్రాన, ఎక్కడ మాలపల్లె, మాదిగపల్లె అక్కడే ఉంటుందన్నారు. బీసీల్లో చేర్చినంత మాత్రాన మా మీద అంటరానితనం పోతుందా, దళితుల మీద పెద్ద కుట్ర జరుగుతుందని రాజకీయ పార్టీలు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# బిసి బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలి

### విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం
### మద్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 26)

మండల కేంద్రమైన మద్రిపూడిలో వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఏర్పాటుకు కృషిచేసి విద్యాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, సచివాలయ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన మండలాలలో మద్రిపూడి మండలం ఒకటి. ఈ మండలంలోని ప్రజలు వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగించుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ ఉంటారు. వ్యవసాయ పనులు ఏడాదిపాటు ఉండవు కనుక తల్లిదండ్రులు పట్టణాలైన తిరుపతి కడప విజయవాడ హైదరాబాదు బెంగళూరు మద్రాసు వంటి పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతుంటారు. వలసలు వెళుతున్న కారణంగా పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందని పలువురు తల్లిదండ్రులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో కాలేజీలలో చదివించుకునే ఆర్థిక స్తోమత లేక పోవడం వలన పిల్లలను ఇండ్ల దగ్గర వదిలి వెళ్లాలంటే భోజనానికి ఇబ్బందు లున్నాయి. ఏమీ చేయలేని పరిస్థితులలో గత్యంతరం లేక వెంట తీసుకొని పోక తప్పడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వాలు విద్యా వైద్యానికి పెద్ద పేట వేస్తున్నారనడంలో సందేహం లేదని చెబుతున్నారు. గతంలో మద్రిపూడి లో బాలికల వసతిగృహంను కొన్ని సంవత్సరాలపాటు అధికారులు నడిపించారు. అయితే మౌలిక వసతులు కలిగిన భవన సదుపాయం లేక బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో అధికారులు మద్రిపూడి లో ఉన్నటువంటి బాలికల వసతి గృహమును పొదిలికి తరలించారు. అప్పటినుండి మద్రిపూడి లో వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రతి ఏటా అధికారులకు ప్రజా ప్రతినిధులకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాలు అందజేస్తూనే ఉన్నారు. అయితే అధికారులు ప్రభుత్వ విధానాలను అనుసరించే వారి మే కానీ మేము తీసుకునే నిర్ణయాలు ఆచరణలోకి రావున్నారు. మండలంలోని మద్రిపూడి కూచిపూడి తంగెళ్ల గార్లపేట కాకర్ల గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు సంఖ్య కూడా బాగానే ఉంటుంది. మిగిలిన గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.

ఆయా పాఠశాలల్లో చదువుతున్న బీసీ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఉన్నది. ఉదయం సాయంత్రం భోజనాలకు ఇబ్బందికరంగా ఉండటంతో పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేసి తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట తీసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందనిఅంటున్నారు. ఈ నూతన ప్రభుత్వంలో కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మద్రిపూడి కి బాలుర వసతి గృహం ఏర్పాటు పై దృష్టి సారించినట్లయితే తప్పనిసరిగా బీసీ బాలుర వసతిగృహం మంజూరవుతుందని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

వసతిగృహం ఏర్పాటు చేసి ఈ ప్రాంతం విద్యాభివృద్ధిలో మంచి పురోగతి సాధిస్తుందని అభిప్రాయం. అంతేగాక బీసీ సామాజిక వర్గాల పిల్లలలో విద్యాధికులు అవుతారు.

## పారిశుద్ధ్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన తహసీల్దార్ కే కిషోర్ కుమార్‌రెడ్డి






(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 26)

మండలంలోని దాసరిపల్లి, కోటతిప్పల గ్రామాల్లో తాసిల్దార్ కె కిషోర్ కుమార్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగునీరు గ్రామంలో నిల్వ ఉంటే ఏం చేస్తున్నారని పంచాయితీ కార్యదర్శిని ప్రశ్నించారు. వెంటనే గ్రామంలో శానిటేషన్ పనులు చేయించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలును తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అమలు చేయకపోతే కుకింగ్ ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు.

## అసంపూర్ణంగా ఆగిన నాడు నేడు పనులకు ఇది డేంజర్ బెల్స్

**నిధులు పంపక నాడు నేడుని జాప్యం చేసిన వైసిపి ప్రభుత్వానిదే ఈ పాపం**

**విద్యార్థి మృతి తీవ్ర బాధాకరం జనసేన పార్టీ కిషోర్ గునుకుల**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)

పాఠశాలలో గోడ కూలి తొమ్మిదో తరగతి చదువుతున్న గురు మహేంద్ర(14) అనే విద్యార్థి మృతి చెందడం బాధాకరమని జనసేన పార్టీ జిల్లా నాయకులు కిషోర్ గునుకుల అన్నారు. నాడు నేడు కింద నిలిచిన పనులకు నిధులు పంపకుండా జిల్లాలో ఎన్నో పాఠశాలలు ఇదే విధంగా నిరుపయోగంగా ఉన్నాయన్నారు. గంటల వ్యవధిలో అధికారగణం అప్రమత్తమైనప్పటికీ నాడు నేడు కింద పనులు ఆగిన స్కూళ్ళ వద్ద రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తక్షణమే స్పందించి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారన్నారు. వారు స్వయంగా వచ్చి బాధితుని కుటుంబానికి అందజేస్తారన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి






(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు రూరల్, జులై 26)

రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వై రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి పగడాల రమేష్, పలువురు రాష్ట్ర బాధ్యులు మంత్రి అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, శిశు సంక్షేమ శాఖ మంత్రి సుధారాణి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డిబివి స్వామి, ఫరూఖ్ వివిధ శాఖల మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీలకు జరిగిన అన్యాయాన్ని వివరించి, సర్పంచుల విధులు, నిధులకు తగు న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీల నిధులు ప్రక్కదోవ పట్టించారని, గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయన్నారు.



షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# నూతన నేర చట్టాలు కావవి ప్రశ్నించే గొంతుకులపై ఉక్కు పాదాలు

**ప్రజల స్వేచ్ఛను హరించే దిశగా నూతన నేర చట్టాలు**
**పోలీసు రాజ్యానికి ఊతమిచ్చేలా చట్టాలు**
**సత్వర న్యాయం కాదు మరింత భారం**
**నూతన నేర చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి**
**చట్టాలపై అవగాహన సదస్సులో**
**హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 26)**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నేర చట్టాలు నవ భారతానికి నూతన చట్టాలు కావని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకల పై ఉక్కు పాదాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన నేర చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సుంకర రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో వలస పాలకులు తీసుకువచ్చిన చట్టాలు కొనసాగు కూడదని వాటి స్థానంలో నవ భారతానికి నూతన చట్టాలు తీసుకు వస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నేర చట్టాలలో గొప్పగా మార్పులు చేసిన దాఖలాలు లేవన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజా స్వేచ్ఛకు అనుగుణంగా చట్టాలలో అనేక మార్పులు చేశారన్నారు. గతంలో వరకట్నం వేధింపులు, వరకట్నం ఆత్మహత్యలు నేరాలుగా ఉండేవి కాదన్నారు. వాటి స్థానంలో కొత్త చట్టాలు నేరాలుగా పరిగణలోకి తెచ్చారన్నారు.పాత చట్టాలనే పేర్లు మార్చారన్నారు. కానీ నేడు తీసుకొచ్చిన నూతన నేర చట్టాలలో కేవలం 10 శాతం చట్టాలను మాత్రమే మార్పులు చేశారన్నారు. చట్టాలు మార్చినప్పుడు అవి ప్రజలకు మజెంత స్వేచ్ఛని ఇచ్చేలా ఉండాలని, ప్రజల గుండెల్లో భయాన్ని తొలగించేలా ఉండాలని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలలో అటువంటి ఆనవాలు కనిపించడం లేదన్నారు. ప్రశ్నించే వారిని నోరెత్తకుండా కఠిన శిక్షలు వేశారన్నారు. బ్రిటిష్ వారి ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసి -1860, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ -1872, క్రిమినల్ ప్రొసీజర్ కోర్ట్ సీఆర్పీసీ- 1898 లను రద్దుచేసి వాటి స్థానంలో



భారతీయ న్యాయ సంహిత బిల్లు- 2023, భారతీయ సాక్ష్యాల చట్టం - 2023, భారతీయ నాగరిక్ సురక్ష సహిత - 2023 చట్టాలను తీసుకువచ్చారన్నారు. దేశంలోని నేర చట్టాలను సంస్కరణ పేరుతో కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ 2020 మే 4న ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీకి చెందిన మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రణబీర్ సింగ్ నేతృత్వంలో ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్టర్ జీస్ బాజ్ పాయ, ఎన్ ఎల్ యు జబల్పూర్ మొదటి వైస్ ఛాన్సర్ బాల్రాజ్ చౌహాన్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మహేష్, న్యూఢిల్లీ జిల్లా స్పెషల్ కోర్టు న్యాయమూర్తి బిపి తరేజు డోర్మర్ లను నియమించారన్నారు. ప్రజల నుండి, మేధావులు నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నామనే పేరుతో న్యాయవాదుల నుండి ఎటువంటి అభిప్రాయ సేకరణ జరగకుండానే ఏకపక్షంగా వ్యవధించాలన్నారు. జూలై 1 నుండి అమల్లోకి తీసుకువచ్చారన్నారు. సెక్షన్ 111 తీసుకువచ్చి రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు ప్రజల పక్షాన నిలవకుండా, అలాగే వారికి వాటి కుటుంబ సభ్యులు ఎటువంటి ఆశ్రమం ఇవ్వకుండా ఉండేలా కఠిన శిక్షలను అమలులోకి తెచ్చారన్నారు. ఈ ప్రజాస్వామ్యాన్ని రక్షించే చట్టాల అని ప్రశ్నించారు. ఒక పక్క ఎటువంటి బెయిల్ రాని ఉపా చట్టాన్ని రద్దు చేయాలని ఉద్యమాలు చేస్తుంటే, దాని స్థానంలో 113వ సెక్షన్ కు మార్చారన్నారు. రాజ ద్రోహం చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కూడా సానుకూలంగా స్పందించిన కారణంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోర్టు దాకా ఎందుకు తామే రద్దు చేస్తామని రాజ ద్రోహం చట్టాన్ని రద్దు చేసింది అన్నారు. అయితే దాని స్థానంలో 124 (ఏ) సెక్షన్ తీసుకువచ్చి జీవితకాల శిక్ష పడేలా తెచ్చారన్నారు. ఆత్మహత్య కు పాల్పడటం నేరం చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఒకవైపు న్యాయవాదులు పోరాడు తుంటే, అధికారుల ఎదుట తమ నిరసన తెలిపేందుకు నిరాహార దీక్ష పేరుతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అది నేరంగా భావించే 226 చట్టాన్ని అమలులోకి తెచ్చారన్నారు. అంతేకాకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లో భూ యాజమాన్య హక్కును ప్రజలకు దూరం చేసేలా చట్టాన్ని తెచ్చారు. చివరకు పోలీసులే న్యాయం చేసేలా కొత్త చట్టాలను రూపొందించారు అన్నారు. భారతదేశంలో అధికారులకు, పోలీసు వ్యవస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా నూతన నేర చట్టాలు ఉన్నాయని, వీటివల్ల సామాన్య ప్రజల హక్కులు కోల్పోతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నూతన నేరచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఐలు జిల్లా కార్యదర్శి ఎండి యాసిన్, ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు, సీనియర్ న్యాయవాది పి గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టర్ తమీమ్ అన్సారియా**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 26)**
క్షేత్ర స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు అందేలా మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె ప్రకాశం భవనంలోని తన ఛాంబర్ లో జిల్లాపరిషత్, గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రణాళిక, ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా అమలుజేస్తున్న పథకాలు, పౌర సేవల పురోగతి పై ఆమె ఆరా తీశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల గురించి తెలియజేయడంతోపాటు వాటి పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడంలో ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాలపై జిల్లా పరిషత్ అధికారులు మరింత దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ మాధురి, డిప్యూటి సిఈఓ హనుమంతరావు, డిపిఓ గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, మార్కాపురం డిఎల్డిఓ సాయికుమార్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి భరద్వాజ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, సిపిఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 26)**
గ్రామంలోని అపరిశుభ్రతలను తొలగించి గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, అలా లేనియెడల అజాగ్రత్తగా ఉంటే ప్రస్తుతం సీజనల్గా వచ్చే వ్యాధుల బారిన పడిప్రజలు ఆరోగ్యాలు కోల్పోతారని మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మండల స్థాయి అధికారులను హెచ్చరించారు.శుక్రవారం ఉదయం మార్కాపురం నుండి వయా తర్లు పాడు మీదుగా కంభం వెళ్తూ మార్గమధ్యంలో ఉన్న హిందూ స్మశాన వాటికను, ఎస్సీ హాస్టల్ ను, పశువైద్యశాలను సందర్శించి అక్కడి సమస్యలను అధికారుల ద్వారా తెలుసుకొని వాటిని స్వయంగా పరిశీలించి వీటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్ సబ్ కలెక్టర్ తో కలిసి రైల్వే ట్రాక్కు పాఠశాల గ్రౌండ్ కు మధ్యలో ఉన్న స్థలాన్ని విడగొట్టి, ఆ స్థలంలో బిసి హాస్టల్ ను నిర్మించినట్లయితే అక్కడ సుమారు 200 మంది విద్యార్థులకు స్థావరం ఏర్పాటు చేసుకునేందుకు బాగుంటుందని, ఆ స్థలాన్ని పాఠశాలకు అనుసంధానం చేసిన యెడల బాగుంటుందని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తెలుసు కున్నాడు. దానికి సంబంధించిన ప్రపోజల్స్ను తమ దృష్టికి తేవాలని కోరారు. ముందుగా గ్రామ సెక్రెటరీ వి అచ్యుతరావు శుభ్రపరచిన హిందూ స్మశాన వాటికను తనిఖీ చేశారు. ఎస్సీ హాస్టల్ ఎదురుగా దుర్గంధం వెదజల్లుతున్న రోడ్డును సుబ్రపరచాలని సెక్రటరీకి తెలియజేశారు ఎస్సీ హాస్టల్ లోని మౌలిక సదుపాయాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డిని విద్యార్థుల స్థితిగతులను గూర్చి, మెనూ విధానాన్ని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ముళ్ళ పొదల మధ్యలో ఉన్న పశువైద్యశాలను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్ కింద చిల్లర చెట్లను తొలగించాలని తెలియజేశారు. ఈయన వెంట తహసిల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీవో బుర్రి రాజశేఖరరావు, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, మండల పశువైద్యాధికారిణి బి నందన, గ్రామ పంచాయితీ సెక్రటరీ వి అచ్యుతరావు, వీఆర్వో ఎన్ భాస్కరరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జెఎన్‌టియు నూతన ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్‌కు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 26)**
కాకినాడ జెఎన్‌టియు నూతన ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన కెవిఎస్‌జి మురళీకృష్ణకు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మిలు శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అకడమిక్ విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా విసి రచించిన ది టీచర్, బికమింగ్ జీనియస్ పుస్తకాలను బెల్లంకొండ అధినేతలకు బహుకరించారు.



## విద్యార్థి మృతిపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి

**ప్రభుత్వం తరపున రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించిన మంత్రి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)**
నెల్లూరులోని కెఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలలోగురు మహేంద్ర అనే విద్యార్థి మరణించారన్న విషయం తెలుసుకున్న రాష్ట్రమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అమరావతిలోని తన ఛాంబర్లో ఉన్న మంత్రి నారాయణకు ఆ సమయంలో అక్కడే ఉన్న మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ ఈ ప్రమాద విషయాన్ని తెలియజేశారు. పాఠశాలలో గోడ కూలి 9వ తరగతి చదువుతున్న గురుమహేంద్ర(14) విద్యార్థి దురదృష్టవశాత్తూ మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని నెల్లూరు జిల్లా డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున రూ.5 లక్షల పరిహారం అందజేయనున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. శనివారం తాను నెల్లూరుకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరుపున రూ.5 లక్షల చెక్కును అందించనున్నట్లు ఆయన తెలిపారు.



## ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత భవనాలు లేని అంగన్‌వాడీలు ఎన్ని?

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 26)**
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శాశ్వత భవనాలు లేని అంగన్‌వాడీలకు సంబంధించి శుక్రవారం లోకసభలో ప్రశ్నించారు. 2023లో 75% అంగన్వాడీలను ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) కార్మికులు నిర్మించారనేది వాస్తవమేనా? అలా అయితే వాటి వివరాలు తెలియజేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత భవనం లేని అంగన్వాడీల వివరాలు, జిల్లాల వారీగా సమాచారాన్ని సంబంధిత మంత్విత్వ శాఖను కోరారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్లో గత ఏడాది జిల్లాల వారీగా నిర్మించిన అంగన్వాడీ భవనాల సంఖ్య, 2024-25 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం వివరాలు తెలియజేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు. మిషన్ సాక్షం అంగన్వాడీ, పోషణ్ 2.0 కింద, ఐదేళ్ల వ్యవధిలో 50 వేల అంగన్‌వాడీ భవనాల నిర్మాణం అంటే సంవత్సరానికి 10 వేల భవనాలను నిర్మించాలన్న ప్రొవిజన్స్ ఉన్నాయయన్నారు. ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్)కు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ.12 లక్షలు అయితే, ఇందులో (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) కింద రూ.8 లక్షలు, 15వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం రూ.2 లక్షలు, కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ (ఎండబ్ల్యుసిడి) ద్వారా రూ.2 లక్షలు అందించబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం, 23,149 అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు లేవని తెలిపారు. 2023-24లో 360 అంగన్వాడీ భవనాల నిర్మాణం పూర్తయిందని, పిఎం జన్‌మన్ పథకం కింద, 2023-24లో రాష్ట్రంలో 170 అంగన్‌వాడీల నిర్మాణానికి కేంద్ర మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందని వివరించారు. ఇక నెల్లూరు జిల్లా పరిధిలో 2934 అంగన్‌వాడీలు పనిచేస్తుండగా వాటిల్లో 1162 అంగన్‌వాడీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు.



## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 26)**
పామూరులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడి చేతుల మీదుగా స్వామి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.



## కామెర్లు కలకలంతో కదిలిన అధికార యంత్రగం



**(షణ్ముఖ వెలుగు, దక్కిలి, జులై 26)**
తిరుపతి జిల్లా దక్కిలి మండలం వెంబులూరు పంచాయతీ కమ్మపల్లి ఎస్ టీ కాలని లో కామెర్లు కళకలం రేగిందిగి, ఐదు సంవత్సరాల చిన్నారులకు సుమారుగా 10 మందికి కామెర్లు ఒకేసారి రావడం గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు,ముఖ్యంగా అదే గ్రామానికి చెందిన కొంతమంది వృద్ధులు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని దీనంతటికీ కారణం త్రాగునీటి సమస్య అని,మాకు న్యాయం చేయమంటూ పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యంగా మారిందని, ప్రభుత్వాలు మారుతున్న,అధికారులు మారుతున్న, మా బ్రతుకులు మారడం లేదని, ఓట్ల సమయంలో వచ్చి బురిడీ మాటలు చెప్పి మమ్మల్ని నమ్మించి ఓట్లు వేసి ఎలక్షన్ అయిపోగానే మమ్మల్ని పట్టించుకోవడం లేదంటూ కమ్మపల్లి గిరిజన కాలనీ వాసులు ఆవేదం వ్యక్తం చేశారు. స్పందించిన అధికార యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకుని కామెర్లతో బాధపడుతున్న చిన్నారులకు రక్త పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# హరిహర క్షేత్రంలో ఘనంగా ఆషాడ గోరింటాకు పండగ

- శాకాంబరీ దేవి అలంకారంతో దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి అమ్మవారు
- వాసవి అమ్మవారికి గోరింటాకు, సారె సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి
- అమ్మవారి ఆషాడ మొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు














(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 26)

ఆషాడమాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకారం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆయన సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి, శిద్దా సుధీర్ కుమార్ నేతృత్వంలో జరిగిన గోరింటాకు పండుగలో అమ్మవారి శాకాంబరీ అలంకారంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలను వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. ఆషాడమాసం శుక్రవారం జరిగిన గోరింటాకు పండుగ, శాకాంబరీ అలంకారం సందర్భంగా చీమకుర్తి, దర్శి మార్కాపురం, పొదిలి, ఒంగోలు తదితర ప్రాంతల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గోరింటాకు పండగ విశిష్టతను గురించి తలియచెప్పే రీతిలో పండగ నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసివున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష కుంకుమ అర్చన, విశేష పూల అలంకారాలు నిర్వహించారు. అనంతరం గోరింటాకుతో శ్రీ వాసవి అమ్మవారి అలంకరణ, శాకాంబరీ అలంకారంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాకాంబరీ దేవి అలంకారంతో శ్రీ వాసవి అమ్మవారు నయన మనోహరంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలో వేంచేసి వున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారికి ఇష్టకరమైన పదార్థాలతో పాటు శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి గోరింటాకు స్వయంగా రుబ్బి అమ్మవారికి చీర, రవికే, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు 108 రకాల పదార్థాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి మహా హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవి అమ్మవారి కీర్తనలను, కోలాటం, భజనలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్ష్యాత్తూ పెనుగొండ శ్రీ వాసవి అమ్మవారి క్షేత్రం లా తలపించింది. జై వాసవి నినాదంతో శ్రీ హరిహర క్షేత్రం భక్త జనసంద్రంగా మారింది. పూజ కార్యక్రమం అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదాలు అందచేశారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా జయశ్రీ, శిద్దా పుష్పలత, శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, సోమిశెట్టి శ్రీదేవి, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరికృష్ణ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.





# కొండపి సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

పోలీస్ స్టేషన్లో నిర్వహించే పలు రికార్డులు పరిశీలన
నమోదైన కేసులపై ఆరా
పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా పోలీస్ అధికారులు కృషి చెయ్యాలి
స్టేషన్ పరిధిలోని నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు
వృత్తి నైపుణ్యత, సాంకేతికత జోడించి ఇంకా మెరుగైన పోలిసింగ్ చేయాలన్న జిల్లా ఎస్పీ
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై
మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి
ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి
చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలిలి



















(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 26)

జిల్లాలోని జరుగుమల్లి, కొంలిపి పోలీస్ స్టేషన్, కొండేపి సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్లలోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, క్రైమ్ మ్యాప్‌ను పరిశీలించారు. ఆయా పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. సిబ్బంది చేస్తున్న విధులు మరియు వారి సాధకబాధకాలపై ఆరా తీశారు. పోలీసు ప్రతిష్టను పెంచే విధంగానూ మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. జరుగుమల్లి ప్రజలతో ఎస్పీ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్‌లకు సంబంధించిన ఫైళ్లను, పలు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గురించి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన ప్రాపర్టీని అధికారుల అనుమతితో త్వరితగతిన డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, మిస్సింగ్ కేసులు ఛేదన, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అక్రమ ఇసుక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారని, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. నేరాలను అరికట్టేందుకు గస్తి ముమ్మురం చేయాలని, సాంకేతికత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలో బీట్లు తిరిగే సమయంలో చెడునడత, హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలన్నారు. వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు, పిల్లలు సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో సింగరాయకొండ సీఐ రంగనాథ్, కొండేపి సీఐ పాండురంగారావు, జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు, కొండేపి ఎస్ఐ కృష్ణబాజి బాబు, సిబ్బంది ఉన్నారు.